ఓం
శ్రీ

[illegible]

[illegible] శతకము

[illegible]


[illegible]

[illegible]

[illegible]

[illegible]

1913.



శ్రీ రామదాసుగారి ప్రియశిష్యులగు

సన్నాసుబ్బరాయుడు [illegible]

ఓం

శ్రీసద్గురుపరబ్రహ్మణేనమః

అఖిలరూపాత్మశతకము

శ్రీ వెలయునాధార చక్రకమలమునందు-పొందుగా గణపతిని పూజజేసి ♦ నరయస్వాధిష్ఠాన కధిదైవమైనట్టి-బ్రహ్మదేవుని మదిని బ్రస్తుతించి ♦ మణిపూరకంబున మహిమతో వెలసిన-విష్ణుమూర్తి నిదలచి వేడ్కకలర ♦ అనహతమునందున నధిదైవమై వెలయు- రుద్రమూర్తికి నిశరణార్థినగుచు ♦ దలచి విశుద్ధాజ్ఞ్యాదిదైవతముల- యడ్ల రామాఖ్యుడీశతక మొనరగబల్కె ॥ధాత్రిగుణ్ణమసుబ్బారాయుధర్మపత్ని-ఆత్మయే యఖిలమనిగనుము అక్కమాంబా ॥ 1

సీ॥ శ్రీమహాదేవియగు శిరికోడలైనట్టి- శారదాంబకునేను శరణుజొచ్చి ♦ తనరజోగుణముచే నేనరంగలోకముల్ -సృజియించుయిచ్ఛాశక్తి నిదలంచి ♦ తనసత్వగుణముచే పనిబూనిలోకముల్- పోషించు క్రియాశక్తి పూజజేసి ♦ దాశుద్ధతామస ప్రధానమైజీవులకు- వ్యక్తిగల్పెడిజ్ఞాన శక్తినెపుడు ♦ చెతుర్విధరూపముల నన్నుజేరదీసి - వెతలుదొలుగింపుమని సదావేడుకొందు ॥ ధాత్రిగుణ్ణమ సుబ్బారాయు ధర్మపత్ని ♦ ఆత్మయేయఖిలమనిగనుము అక్కమాంబా ॥ 2

సీ॥ అలవిప్రభార్యయా నదితిపాల్ద్రావియు - బలినియాచించు బ్రాహ్మణునిదలచి ♦ కౌసల్యపాల్ద్రావి కడుపరాక్రమ మొందిచలగి రావణుజంపు క్షత్రియుదలంచి ♦ గొల్లయానందుని కులసతి పాల్ద్రావ పసులనుగాయు గోపాలుదలచి ♦ నినుమంతవిసపురక్కసి పాలుచవిజూడ సంతటినుంచి కరినడౌహారినిదలచి ♦ గురుకటాక్షమున నేజేయు గ్రంథమందు ♦ తప్పులుంశినదిద్దువారలకు దాసునౌదు ॥ ధాత్రిగు॥ 3

ష్ణువతు స్తలం
[illegible] యు ♦ నదేవిభజనంబు హితమతిగావింప- చలియించిలే
ములు దొలగిపోవు ♦ నట్టివిష్ణువధూటిభాగ్యములపేటి - శ్రీమహాలక్ష్మి
మిమ్మురక్షించుగాక ॥ధాత్రి॥ 4
సీ॥ శ్రీపతిశివనలువ సృష్టిస్థితిలయము- జేయుత్రిగుణాత్మ తేజ
మునుతించి ♦ అఖిలభూతములలో ఆనందరూపుడై -విహరించుచున్న స
ద్వివములుదలచి ♦ సర్వదేహములందు సమముగావర్తించు-హంసస్వరూ
పునేనభినుతించి ♦ స్వప్రకాశమువలన సర్వబ్రహ్మాండముల్- పరిపాలన
ముజేయుప్రభువునెంచి ♦ శ్రేష్ఠమగు సర్వవేదాంత శాస్త్రమనగ । చె
ప్పినట్లుగజేతునీయాత్మ కర్పితముగా ॥ధాత్రి॥ 5
సీ॥ అనిశమును జీవేశ్వరైక్యసంధానంబు- సలుపుచునున్న స
ద్బ్రాహ్మణుండు ♦ నిమిషమాత్రంబైన నితరచింతయులేక-సన్మార్గమును
న్ప్రబలు సాధుజనుడు ♦ చేరి శేవించెడు శిష్యవర్యులకెల్ల-విసువక బోధిం
చు విమలయశుడు ♦ సర్వభూతముల తమసాటిగాభావించి-తమ్మాత్మ తా మె
రిగినబ్రహ్మవిదుడు ♦ అవని మంతినవంశ దుగ్ధాబ్ధిపూర్ణ చంద్రుడైన
ట్టి వేంకటాచార్యదలతు ॥ధాత్రి॥ 6
సీ॥ కంబ్రహ్మనొకవేళ కలగాంచి పులకించి పులకించి మహావా
క్యములుపఠించి ♦ పఠియించి వెంటనేపారవశ్యముజెందిపారవశ్యమునం
త పలుకులుడిగి ♦ పలుకులుడిగి గురునిపదధ్యాన మొనరించిచదరకచిత్తం
బుశాంతపరచి ♦ చిత్తశాంతినిపరమచిదూప్రమైనిలచి తిరిగిమాకీధర్మమె
రుగజేయ ♦ అహాహా మంతిన వేంకటాచార్యులనగ చెల్లుగదమీకుపరమ
గురుచక్రవర్తి ॥ధాత్రి॥ 7
సీ॥ చిన్ననాడేగురుని జేయుస్తుతులకుమెచ్చి- కనులందేపరమా
త్మనొనరజూపె ♦ సంసారబంధంబు సడలించిభ్రాంతులు-విడుదలజేసినా
వెతలదీర్చె ♦ నాల్గుయోగంబులు నొనరంగబోధించి- కేవలాత్మపటించు
కీలుదెలిపె ♦ త్రివిధలక్ష్యార్థముల్ స్థిరచిత్తముగనిలిపి- తత్సాక్షిగాజూ
పి తనివిదీర్చె ♦ అహాహా మంతిన వేంకటాచార్యులనగ- చెల్లుగదమీకు
పరమగురు స్వప్రకాశ ॥ధాత్రి॥ 8

సీ॥ పంచముద్రలయొక్క పద్ధతియును యోగ- నిద్రదెల్పినకృపానిధివినీవె • యల్లలోకములు నాయుల్లమున పొడజూపి- తనివిదీర్చినకల్పతరువునీవె • రాజయోగాభ్యాస రాజమునవిల్పియు- కవిత్వమొసగిన కామధేనువీవె • పరిపరివిధముల భ్రాంతులుబోకార్చి-గుణుని జేసినచింతామణివినీవె • అహహ మంత్రినవేంకటాచార్యులనగ-చెల్లుగదమీకు పరమగురు సార్వభౌమ॥ ధాత్రి॥ 9

సీ॥ అజ్ఞానమనుయడవిలణగుటెట్లనివేడ-బోడశదావాగ్ని జూపినావు • ద్వైవదర్శనము యీధాత్రినెట్లని వేడ- దెలివిబ్రహ్మంబనియు దెలిపినావు • తెలివెక్కడైక్యమో దెలుపుమని ప్రార్థింప-చిదాకాశమునంచు జెప్పినావు • చిదంబరము నెట్లు జూడవచ్చుననంగ- స్వప్రకాశమెయంచు జూపినావు • అహహ మంత్రినవేంకటాచార్యులనగ-చెల్లుగదమీకు పరమగురు శాంతమూర్తి॥ ధాత్రి॥ 10

సీ॥ ఆత్మరామతత్వ మరిసిధ్యానించెడి-యతివర్యులకు మిగుల నతులొనర్చి • హృత్పద్మమందాత్మనుంచి పూజించెడి-సిద్ధవర్యులనాత్మసేవజేసి • యీశ్వరుండితడు జీవేశ్వరుండితడనుచు- నెరుగబలికిన వేంకటార్యుగొలచి • ప్రియముతో ననుగని పెంచి రక్షించిన-తల్లిదండ్రాదులను తలచితలచి • శిష్యులకు జేయు గురుబోధసీసశతము జెప్పెదను శివ్యదంపతులుచేరి వినుడి ॥ధాత్రి॥ 11

సీ॥ పరమొసంగెడు విష్ణుపాదపద్మామృత పానపరవశతసన్మానసుండు • పక్షపాతంబునం బక్షపాతములేని-నిర్మలస్వాంతుండు నీతిపరుడు • హారునందు ద్వైత్యసంహారునందు మతభేద-వాదంబులేని తత్వజ్ఞమూర్తి • యనెడిగుణ్ణమ పాపయాఖ్యవరునకుదగిన-పతివ్రతమన్నయను సతియునమడి • నంతవారికి నలువురుకుమాళ్ళుగలుగ-చిన్నకొడలు గగ్గై కొనిరివన్నెదెమ్మ ॥ధాత్రి॥ 12

సీ॥ యేవీథిజూచిన నెంచియేర్చినమంచి సకలభాగ్యములుగల స్వగృహములె • యేరచ్చలనుగన్న నెంచియేర్చినమంచి సరసధర్మములుగల సత్పురుషులె • యేయిండ్లజూచినా నెంచియేర్చినమంచి • పద్మినీజాతి సౌభాగ్యవతులె • యెవరుమాట్లాడినా నెంచియేర్చినమంచి భక్తివైరాగ్య సంభాషణములె • అఖిలజనులకు సౌఖ్యమై అలరుచుండు పుణ్యతమమైన బిక్కవ్రోల్ పురమునుండు॥ ధాత్రి ॥13

సీ॥ శ్రీమించు భరతఖండ క్షితిలోన బ్రసిహించు గౌతమీసమీప
మున ఘనముగాను ♦ శిరిసంపదలతోడ శోభిల్లినటువంటి బిక్కవోలుపు
రమున ప్రసిద్ధముగను ♦ సుబ్రమణ్యేశ్వరుని సన్నిధిని నివసించి కమ్మవారన
నొప్పి క్రమముగాను ♦ మోక్షార్థులై దంపతులు మ్రొక్క సనువేదవ్రభ
యులకు నిదియె యుపదేశమనియు ♦ నెరుగ జెప్పెదనిందు నా నేర్పుకొలది
ప్రియముగల శిష్యదంపతులు ప్రీతినొంద ॥ధాత్రి॥ 14

సీ॥ వసుధలో వుండవిల్ వంశపావనుడగుచు బరగు శ్రీ వెంకయ్య
భక్తునకును ♦ యతనికి కులపత్ని యతివ వెంకమ్మయు పతిభక్తిగలిగియు
ప్రబలుచుండు ♦ కర్మఫలమున వారి గర్భవాసంబున నీవు బుట్టియు జ్ఞాన
నీతులెరిగి ♦ సుజనుడగు గున్నామ సుబ్బరాయునకీవు గృహలక్ష్మివగుచు
పరగోప్యమెరుగ వచ్చితివిగాని నీకుయిహవాంఛ లేదు ♦ సచ్చిదానంద
రూపివై సౌఖ్యమొందు ॥ధాత్రి॥ 15

సీ॥ ఇలను మానవజన్మ మెత్తిసంపుకుసదా సన్మార్గవర్తన స
లుపవలయు ♦ సలిపియు సద్గురుస్వామిని గుర్తెరిగి చేరి సద్గురుసేవ జేయ
వలయు ♦ నాల్గుశుశ్రూషలు నొనరించి గురునిచే పరమరహస్యార్థముల్
నెరుగవలయు ♦ సకలధర్మములు సద్గురుకటాక్షము నెరిగి ఆత్మావలోకన
ము నలరవలయు ♦ ఇట్టిసువిచారులకు మనసుదిట్టపడియు ముక్తిసామ్రా
జ్య పట్టాభిషిక్తులగును ॥ధాత్రి॥ 16

సీ॥ రమణీయ మగుమంత్ర రాజంబులందెల్ల నధికమైయొప్పు
పంచాక్షరంబు ♦ ఆగామిసంచిత ప్రారబ్ధపాతకహరణ కారణము పంచా
క్షరంబు ♦ మదినెరిగి ప్రార్థించు మహనీయులకు మోక్ష మతిదక్షతనొ
సగు పంచాక్షరంబు ♦ కశ్యపాగస్త్యాది ఘనమునులు దెల్ప విలక్షణంబైన
పంచాక్షరంబు ♦ దెల్పితిని గాన మదినిల్పి ధీరముగను ఆత్మలో దలచుకొ
నుశీ మోక్షార్థులగుచు ॥ధాత్రి॥ 17

సీ॥ నీధరమేల్కాంచి నిర్మలచిత్తులై మహనీయ విధ్యుక్తమా
ర్గమునను ♦ స్నానసంధ్యాధ్యానానుష్ఠానజపంబులు కమలగర్భుని నామ
స్మరణతతియు ♦ పంచాక్షరీమంత్ర పఠనంబులాదిగా గలిగినసత్కర్మ
ములనొనర్చి ♦ భూసురాతిథిదేవ పూజలుగావించి మృష్టాన్నపాయసం
తుష్టులగుచు ♦ మదినివైరాగ్యబోధో పరతులమెలగి సతతమాత్మావ
లోకనము సలుపుకొనుడి ॥ధాత్రి॥ 18

సీ॥ అతిథిసత్కారంబు లాచరించెడివేళ నన్నపూర్ణకనుర్థినన గవచ్చు, నతిశయభోగంబు లనుభవించెడినట్లు శ్రీదేవికినిసాటి జెప్పవచ్చు, సతతంబు క్షమకోర్చు సమగుణవృద్ధిచే భూదేవికిని సరిబోల్పవచ్చు, బరమపాతివ్రత్యభవ్యశీలంబుల నరుంధతికిజోడనగవచ్చు, నౌర గుణ్యమ సుబ్బరాయ యర్ధాంగలక్ష్మి యనగచెలువొందు నిరతమీ యవనియందు ॥ధాత్రి॥ 19

సీ॥ శిష్యతిలకమ మోక్ష చింత జేయుము వేగ అంతరంగాత్మగు రునాశ్రయించి, భక్తివైరాగ్యమున భవబంధనములుద్రుంచి వృత్తిమైనవైలునుండగో, శాస్త్రంబులైనట్టి ఫలితముకుదృష్టివై చిత్తనైరల్యంబు జేసిపిదప, రక్తమాంసపుత్తి రమణీయ మనుదోసి ముక్తికవాటంబు మూతదెరచి, రాకపోకలులేనట్టి రహస్యపదము జూచితన్మయమొందుము సూక్ష్మముగను ॥ ధాత్రి॥ 20

సీ॥ శ్రీగురురాయుండు చెన్నొందగాన్పింప ముదమునలేచి కేల్మొగడ్చవలయు, పుణ్యవశంబున బోధింపుచుండంగ నటనుండినిచటకు నరుగరాదు, దయననుగ్రహమివ్వ తడవుశాయగరాదు తడవైనతత్తరపడగరాదు, వంటిశయ్యాసనంబుననుండగారాదు స్నానభోజనములు ముందుసలుపరాదు, యుపవిశతుడైన గురుపాదయుగళము నతి భక్తిసేవింపనయ్యదేముక్తిపదము॥ ధాత్రి॥ 21

సీ॥ ఆచార్యపాదపద్మార్చనంబే జగదాచార్యపాదపద్మార్చనంబు, దేశకమంత్రోపదేశమేవైకుంఠ దేశకమంత్రోపదేశకంబు, గురుసుప్రసాదానుకూలనంబేబ్రహ్మ గురుసుప్రసాదానుకూలనంబు, సద్గురునామసంస్మరణే త్రిమూర్త్యాత్మ సద్గురునామ సంస్మరణతతియు, ననియెరుంగక గురునిసరుడనిదలంప ముందుదారికిదప్పక మోసమగును॥ ధాత్రి॥ 22

సీ॥ దీర్ఘరోగములకు దివ్యౌషధముగోర గురుమంత్రమేచాలుగుర్తుగనిన, సర్వపాపంబుల సంహరింపనుమిగుల గురుమంత్రమేచాలు గుర్తుగనిన, భవబంధములనెల్ల బరిమార్చనలెనంచు గురుమంత్రమే చాలుగుర్తుగనిన, సర్వశుభంబులు సమకూర్చుటకుమంచి గురుమంత్రమేచాలుగుర్తుగనిన, మమతలెల్లను కడద్రోచిమదినినిలుప దగినగురుమంత్రమని నీవుదలపుమెపుడు॥ ధాత్రి॥ 23

సీ॥ గురుపాదతీర్థంబు గురుప్రసాదమువలన నమితమగుదుష్కృ-
తములణగిపోవు • గురుమంత్రగురుధ్యాన గురుభక్తిగలవాడు మమ
తలెడబాసి సన్మతుడుగాడె • నాల్గుశుశ్రూషలు నొనరించిగురునకు సా
ష్టాంగుడగుటచేసాధుగాడె • గురుబోధతనమదిని పరిణమించుటవలన స
ర్వసాక్షిసటంచు సంభ్రమపడడె • సందియములేకయిట్టి సచ్ఛిష్యునకును
సులభముగనబ్బుమోక్షంబు సుస్థిరముగ॥ ధాత్రి॥ 24

సీ॥ గురుపదాంబుజములను గొలుచుచుండెడువాడు గురురూ
పుడేగాని నరుడుగాడు • గురుపాదతీర్థంబు గ్రోలుచుండెడివాడుగురురూ
పుడేగాని నరుడుగాడు • గురుసుప్రసాదంబు గుడువనేర్చినవాడు గురు
రూపుడేగాని నరుడుగాడు • గురుతత్వమాత్మగన్గొననేర్పుగలవాడు గు
రురూపుడేగాని నరుడుగాడు • నట్లుగావున గురుశిష్యులైక్యసరణి పండి
తులుదెలియుచుందురీపద్ధతిలను॥ ధాత్రి॥ 25

సీ॥ గురునామస్మరణచే గూలునఘములు గురునామమేవేళ
గొలుచుకొనుమి • గురునామస్మరణచే తరియించిరెందరో గురునామ
మేవేళగోరివినుమి • గురునామస్మరణచే స్థిరధర్మమొనగూడు గురునా
మమునుమదినిగొనుగుకొనుమి • గురుకృపనుమోక్షంబు అరచేతిదై
యుండు గురునామమునుసదానుగువకీవు • గురుకటాక్షమున పరమార్థ
సరణిదెలిసి అద్భుతానంద సుఖలీలలనుభవించు॥ ధాత్రి॥ 26

సీ॥ సద్గురునామసంస్మరణచేయనివాడు పసువుతోసమముయని
బలికెబుధులు • సద్గురునితోపోరు సలుపదలచినవాడు నరకమునబడు
నని నమ్మదగును • సద్గురునిదూషించు చనటివానవుడిలను పెద్దరోగము
లచే బద్ధుడగును • సద్గురునిపైనింద సలుపుచుండెడువాడు కఠినజన్మము
లెత్తికష్టపడును • గానసద్గురునిపై చలముబూనరాదు • గురువుసాక్షాత్ప
రబ్రహ్మగొలుచుకొనుము॥ ధాత్రి॥ 27

సీ॥ గురుశబ్దమునకుగల గోప్యంబులెరిగింతు గురుభావమునకర్థ
మెరుగవలయు • గూయను యక్షరముగురుతుమాయనిదెలిసి బరగ రు
కారమే బ్రహ్మమనియు • గూ యనగజీవుండు రూ యనగ బ్రహ్మంబు
జీవబ్రహ్మైక్యంబుజేయునగును • గూ యనగ శిష్యుండు రూ యనగ గు
రుమూర్తి యనియురెండక్షరములర్థమెరుగు • ఇట్టిభావముదెలిసినవిమ
లులకును సులభముగనబ్బుమోక్షంబుశీఘ్రముగను॥ ధాత్రి॥ 28

సీ॥ మతిమంతురాలైన మరువక నేవేళ పతియె దైవంబనుచు భక్తి
సలుపు • పతిసుఖముకై యధిక పరిచర్యలొనరించి పతిసమ్మతిని మెలగు
పదిలముగను • పతి చేయు కార్యముల్ స్తుతిసేయ వలెగాని వ్యతిరి
క్తభావమున వ్యసనపడక • పతిమాటకడ్డంబు పలుక కెన్నటి కైన పతి
మనసునొచ్చెడి పనులు మాను • పతియె తనపాలిటను పరబ్రహ్మమనియు
పతివ్రతాచారధర్మము సర్వబలవమ్మ॥ ధాత్రి॥ 29

సీ॥ సతిపతిధర్మంబు సమ్యక్రమైయున్నచో నస్వతంత్రయాత్ర సలిపిన
ట్లు • సతిపతిమనసైక్య సరణిగానున్నచో యిహాస్వభోగ సద్విభవము
బ్బు • సతిపతిచిత్తంబు సమతుల్యమైనచో స్వర్గాదిభోగముల్ స్వానుభ
వమె • సతిపతిబుద్ధియొక సాటిగానున్నచో మోక్షంబు చేకూరి మోహ
మణగు • ఇట్టి సతిపతులనుచు మీరాయిష్టమెరిగి పరమతత్వమును పదిన
రిగి ప్రబలమంటి॥ ధాత్రి॥ 30

సీ॥ దాసివలెయింటగలదగు కార్యములు సలిపి మంత్రివలె విభునిస
మ్మతము జేయు • రూపున లక్ష్మివలె రూఢి జెన్నొంది క్షమకోర్చుభూ
మివలె సుమతివగుచు • స్నేహమున తల్లివలె జేయు భర్తకుతృప్తి శయ
నించురంభవలె సఖునిగూడి • కన్నతలిదండ్రులవలె కరుణారసముజిల్క
అత్తవారలనెల్ల నాదరించి • అష్టగుణైశ్వర్య సుఖములిట్లనుభవించి శీఘ్ర
మున బొందు మోక్షంబు శిష్యతిలక॥ ధాత్రి॥ 31

సీ॥ తరుణితలంపెరిగి తానటించకయున్న అతనికష్టము జెప్పనలవి
యగునె • వనితాజ్ఞదప్పక పైదుగువానికి సహాయిప్పలెన్నెన్ని యోడె
లియవశమె • స్త్రీకోర్కెలెల్లను చెల్లించనటువంటి వానిపాట్లు జెప్పవశ
మె భువిని • పడతియిష్టప్రకారము ప్రవర్తించిన అతని కెన్నాపదలు అమ
రియుండు • యిట్టిమగువలగలవారి కేమిసుఖము పట్టశక్యముగాని దుఃఖ
ముల్ ప్రాప్తమాను॥ ధాత్రి॥ 32

సీ॥ కాలకంధరుపత్ని గానిగామించి శిరముగోల్పోయె సరస్వతి
విభుండు • గౌతమసతిగూడి ఘనశరీరకృషుగలిగి దేహకాంతిని బా
సె దెలియ వజ్రి • సురగురుభార్యయా సురతవశమ్మున చంద్రకళలు జూడ
క్షీణమయ్యె • బృగుసంయమీశ్వరుప్రియపుత్రి మోహించి పోలివ్రా
మె నిక్ష్వాకుభూపసుతుడు • విష్ణు వేబృందనాశించి వెతలబడియె ననియె
రింగియు మేలొందు రాత్మవిదులు॥ ధాత్రి॥ 33

సీ॥ దుర్జనసతిపతినిదూఱనాడుచు సదా మగనికష్టము జూచివ
~~గవదేపుడు~~ • పతిఆర్జనంతయు పదిలముగ చేపట్టి రుణముమగనికిజూపు
రూఢిగాను • పతిసౌఖ్యమునకు నేమి పాటించి ంపక తనసౌఖ్యమునకునై తల్ల
డిల్లుచు మగనిజూచి యుమిగులమూతి ద్రిప్పుచునుండు యతని చేయఖిలసుఖము
నుభవించి • కొంచమైనను విశ్వాసగుణము లేనితరుణులకు ఘోరనరకంబు
తప్పదను॥ ధాత్రి॥ 34

సీ॥ దేహమందాత్మను దెలియవచ్చునుగాని స్త్రీలమనసెరుగ పరశి
వునివశమె • నదులనుబంధించి నడపవచ్చునుగాని స్త్రీలనుబంధింప చెకి
వశమె • రణరంగమును గెలిచి రాజ్యమేలునుగాని నలునకైన స్త్రీలగెలు
వతరమె • పెద్దపులినైన బట్టవచ్చునుగాని దుర్జనసతిగుణము దొరకబ
డునె • స్త్రీలచే సర్వజగమాయె చిత్రమాయె స్త్రీలె సృష్టిస్థితియులయ
మున్నష్టమాయె॥ ధాత్రి॥ 35

సీ॥ అత్తమామలకు నెదురాడు బిత్తరితోత్తు వందసేయము లేని
బందిలాడి • కొంపఁజేలగొంపల గూల్చుపాతకురాలు బిలిబిక్షమిడని ని
ర్భాగ్యపాలతి • మగనితో నేవేళ జగడించు జగజంతి పసిబిడ్డలను దిట్టు పా
పజాతి • దిననుపేభాషలుం బెగిశేయు నడిగొట్టుటున్నల్లికంబులు దెచ్చు
ముళ్లమారి • కాసుప్రాణంబుగా జూచుక తినముగు వదినికై విభునకనికరం
బూనదగునే॥ ధాత్రి॥ 36

సీ॥ సద్గుణంబువలన పద్మనాభుడు సదా స్త్రీని ఉరమున దాల్చిగా
రవించె • యంత నేర్పరిగాక నేవేశ సరస్వతి నలువనాలుకపైని నాట్యమా
డె • పరమపావనియగుచు నరుదెంచు గంగను శిరసుపీఠము శివుడు జేయ
నొప్పె • పతులకై దుగుడు మిగుల యతినేర్పరతమైన ద్రౌపతి పతివ్రతయ
ని దలచుకొనరె • దుర్జనత్వమున చిత్రాంగి దూష్యమయ్యె నీచగుణ
ములుగలవారు నెచ్చు టెట్లు॥ ధాత్రి॥ 37

సీ॥ విభుడు చేపట్టిన వెలయాలినైనను తనకన్న హెచ్చుగా దలపవ
లయు • కాంతుండనాచారవంతుడైనను వ్రొచ్చి తనకు దైవంబుగా దల
పవలయు • పురుషుండు తనసరిపోత్తున సతితో తప్పక భుజింపమన నొ
ప్పవలయు • సతిసద్వ్రతంబే దోసలుపదలచెడి తరిని వలదనిపతి జెప్పవద
లవలయు • చెలువు చేపని జెప్పిన జేయునట్టి మేలుపేర పతివ్రతల్ మా
రిగారె॥ ధాత్రి॥ 38

సీ॥ భర్తను దైవంబు పగిదిగొలుచుముసదా సౌశీల్యమున్న సుత్సాహమునను • అనయమును వినయంబు ఆత్మలోనిలిపియు బరమార్థవాక్యసంపదకుజొక్కు • నాత్మభావంబున నఖిలంబు దిలకించి గలకొలందిని యాచకులకుబెట్టు • నెవ్వరేమన్నను సర్వమ్ము సైరించి బీదసాదుజనులనాదరించి • ప్రేమగల్పెడు పైకమొక చిల్లపెంకురీతి జూచినీతిగవతిలంచు భూతలమున॥ ధాత్రి॥ 39

సీ॥ అలయరుంధతియు నిన్నర్తియుంచునుగాక పతివ్రతాచారముల ప్రబలువేళ • వాగ్దేవనీతలవాకిట నిలుగాక సకలపురాణార్థ సంగ్రహణవేళ • అలమహాలక్ష్మినీయింట నుండగవలయు సద్గుణకీర్త్యర్థ మిచ్చువేళ • అన్నపూర్ణాంబ నీయాత్మనుండగవలయు భూతకోటిసివయునుబ్రోచువేళ • సకల సద్గుణములునీయెడను సర్వకాలముండుగాకయు నీజన్మముండువరకు ॥ధాత్రి॥ 40

సీ॥ ఇదిగాకనొకరహస్యమెరిగించెదను గొప్పసుఖమునొందుటకు సంశయములేక • అన్నిదేహములందు హంసస్వరూపుడై జీవాత్మడొక్కడేజలగుచుండు • ప్రకృతియొకటెగదాపంచభూతవిధాన పలుదేహరూపులై ప్రబలుచుండె • ఆత్మప్రకృతులమధ్యసంతరించినమనసు సర్వవ్యాపారముల్ సలుపుచుండె • గాన స్త్రీపురుషులను భ్రాంతికదరుగాలగ ఆత్మప్రకృతులసంగమమె ఐక్యసంగతి॥ ధాత్రి॥ 41

సీ॥ అభ్యాసయోగభ్రమలన్ని గురుకరుణచే దొలగినిన్నటి దివ్యదృష్టిగలిగి • జ్ఞానయోగమునుండి ధ్యానతేజమువలె బయలుచిన్మయ దివ్యాభాసమునను • అయమాత్మ బ్రహ్మమనుచుండు లక్ష్యార్థమై ఘనదిదంబరముగలసియుండి • నిన్నునీలోజూచి నిశ్చలత్వమునొంది విన్నకన్నమున్ననున్నయన్న • స్వప్రకాశంబుతానైన సూటినుమిత్ర వేదజన్మముకొందవిక్లిదుగపవర్గ ॥ధాత్రి॥ 42

సీ॥ ఈనుబడివాల్గులక్షల జీవులలోయెంచ నరజన్మమే శ్రేష్ఠమనగనొప్పు • తెలియగా నరులందు దేవతలు మనుష్యులు అసురులున్నట్లుగా అర్థమౌను • బ్రహ్మముకు తనకు యే భేదంబు లేదని తెలియువారలె దేవతులుయనంగ • మంత్రవ్రతయాత్ర క్రతుమరిసంధ్యజపతపము మదినెరుగువారలే మనుష్యులనగ • అన్నృతము క్రూరచేష్టలు అసురులందు సంశయము లేకనుండు నీనాట్యశ్యములు ॥ధాత్రి॥ 43

సీ॥ అజ్ఞానమయమనెడు అంధకారముబాసి సుజ్ఞానరవికీ ప్తిజూ
చుచుండు ♦ హరిహరబ్రహ్మలు అతిసూక్ష్మముగనీలో త్రిగుణంబులై
యుండె డెలుసుకొనుము ♦ మూర్ఖలోకంబను ములుకంపననిబాసి శాం
తమనుపువుదోట సరసనిలుము ♦ యడతెగని సంసారజడసాగరముగడచి
చిద్రూపదివి జేరి సుఖమునొంది ♦ భువనభవనంబులో భుక్తిముక్తివడసి
నీవుశ్రీరాజయోగమున నిగ్రహించు ॥ధాత్రి॥ 44

సీ॥ మరియునపరంధ్రిముల మాయబొమ్మగాని తరచిచూడగ
వజ్రతనువుగాదు ♦ కడుపులోదుర్గంధ కల్మషములేగాని నించుకైనసువా
సనెంచలేదు ♦ నిరతమీదేహమున నీచులూరునుగాని వాసికెక్కిన సు
వాసనలులేవు ♦ యిట్టికుటిలతనువు యిలనుకొన్నాళ్లైన దాచుకొనలేడెం
తధన్యుడైన ♦ యింతమాత్రానకే కొందరీవిశ్వమందు మీదచేటెఱుగక
నుమిగులమిట్టిపడిరి ॥ధాత్రి॥ 45

సీ॥ పృధివిలో యీతనువు పుట్టినప్పటినుండి కొంచమైననుసుఖ
ముగాంచబడక ♦ యీషణత్రయముల హింసనొందుచుసదా తాపత్ర
యములచే దగ్ధమౌను ♦ బంధత్రియములచే బంధింపబడినదా వాసనత్రి
యముల వాలబడును ♦ తనయులు తలిదండ్రి దాయాదులెవరైన కాల
ధర్మమునొంద కష్టమౌను ♦ ఇట్టిజన్మమె దుఃఖమనియెంచి విసుకుజెం
దియున్నదానవుగాన జన్మమికనొందబోవు ॥ధాత్రి॥ 46

సీ॥ మీనమైజలధిలో మెలగుచుండినగాని జాలరివానిచే జం
పబడును ♦ వనమృగంబై బుట్టి వనరుచుండినగాని ఘనకిరాతకులచే గాసి
బడును ♦ రూషిగానడవిలో వృక్షమైబుట్టిన దావాగ్నిప్రబలిన దగ్ధమౌ
ను ♦ దివికేగిదేవతులతోడ బుట్టినగాని కఠినరాక్షసబాధ గలిగియుం
డు ♦ యనుచుభయమొంది ఆత్మఅనాత్మలనుదెలసి స్వప్రకాశమున జే
రుగురు సూటివలన ॥ధాత్రి॥ 47

సీ॥ సర్వమెరిగినవాని సాదృశ్యములునీకు దెలియజెప్పెద నెరిగి
మెలగుమిట్లు ♦ పాలుద్రావియు దొప్పపారవేశినయట్లు నదిదాటినావను
నరయనట్లు ♦ ముత్యంబుగొనిచిప్ప మూలనైచినయట్లు అరుణోదయము
నదివ్వార్పినట్లు ♦ పాన్పుగైకొని చాపపైకిదోచినయట్లు తావిమూర్కొ
నిసుమము దలపనట్లు ♦ తత్వమార్గంబుదెలిసి యీతనువునందు ప్రేమ
చాలించవమ్మ నాప్రియకుమారీ ॥ధాత్రి॥ 48

సీ॥ ఉచితముగ గురుభక్తి నుపవాసమునగాదు కాశికునికిటిబో
వగజముగాదు ♦ ధాత్రివారాంగన ధర్మపత్నియుగాదు పరదేశివరియిం
చుభర్తగాదు ♦ పాకమిగుల దివ్యభ...ంబుగాబోదు ధర్మగుణములేక
దాతగాదు ♦ కుటిలాత్మజుడు ముద్దుకొమరుండుగాబోడు కఠినచిత్తుడెపు
డు ఘనుడుగాడు ♦ దేవుడెపుడును సగ..జెలియలేడు గానయజ్ఞానివలప
సుజ్ఞానిగాడు ॥ధాత్రి॥ 49

సీ॥ పరిశీలనములేని గురుపుపదేశము జేయశిష్యులు పరముజెంద
గలర ♦ అజ్ఞానజీవులపు పసిగినమాత్రాన సుజ్ఞాన బ్రహ్మమును జూపవ
శమె ♦ కర్మగురువులజేరిగాని నొందుటెగాని లేశమైనను బోధనెరుగ బ
డునె ♦ వెర్రిగురుబోధలు యెన్నిగలిగినగాని కడకుకారణగురువు గలుగ
వలయు ♦ అతనిచే సర్వధర్మంబు లమితముగను శ్రవణమనననిధిధ్యా
సముసజెందుము...క్తి ॥ధాత్రి॥ 50

సీ॥ నాల్గుయోగముల స్థితినమర జెప్పగలేని మొద్దుగురువుకం
టె యెద్దుమేలు ♦ సాధనచతుష్టయము బోధశాయగలేని కుజనగురువు
కంటె కుక్కమేలు ♦ నాలుగాశ్రమములకీలు దెలుపగలేని కొంటెగురువు
కంటె కోతిమేలు ♦ నాల్గుమహావాక్యముల నెరుగజెప్పగలేని పాడుగురు
వుకంటె పందిమేలు ♦ యిట్టిగురువుల పాదముల్ బట్టువారు యెన్నటికి
ముక్తినొందునో యెరుగజాల ॥ధాత్రి॥ 51

సీ॥ వకమాటయడుగ వేరొకమాటజెప్పుచు దలపంచునట్టి దేశ
కుడువొంగ ♦ ప్రత్యక్షముగబల్క బడినమాటలువిని విననట్టులుండు సే
వకుడువొంగ ♦ మాటాడుమనుజుని మారుమాటలతోడ మరపించు నా
చార్యు మరియువొంగ ♦ జెప్పినదొకటి తాజేసియు మరియొకటి ఆర్యుడే
రని శిష్యుడసలువొంగ ♦ యిట్టిగురు శిష్యులిరువురు బ్రహ్మలగుచు పుట్టిగి
ట్టుచునుందురీ పుడమినెపుడు ॥ధాత్రి॥ 52

సీ॥ శ్రీసద్గురునిబోధ సూటిదెలియనివాని కోటివిద్యలుపొట్టకూ
టికొరకే ♦ ఉపదేశమెరుగని చపలాత్ములొనరించు పుణ్యకర్మలు స్వర్గ
భోగమునకే ♦ బ్రహ్మామందాత్మైక్య భావమెరుగక జేయు జపతపంబులు
మంచిజన్మకొరకే ♦ యిళ్ళువాకిళ్ళును యిల్లాలుసుతులును ధనధాన్యసం
పదల్ దట్టమదికే ♦ గడిపిరీరీతి కాలంబు కలియుగమున ఆత్మతత్వముదెలి
యనేర నల్పమతులు ॥ధాత్రి॥ 53

సీ॥ కారణగురుపాదకమలముల్గొలువని పాపాత్ములకేల పరమపదము ♦ ప్రియముతో సద్గురుపీఠముకు జేరని చపలాత్ములకు చిత్తశాంతియెట్లు ♦ సాగిసద్గురునకు సాష్టాంగపడలేని మందబుద్ధులకు ఆనందమెట్లు ♦ తలిదండ్రులవేల్పు గురువటంచనియూ దేశదిమ్మరుల కుపదేశమెట్లు ♦ మట్టిబొమ్మలు జలధిలో మణిగినట్లు కష్టజీవులకిట్టి దుర్గతులు గలుగు ॥ధాత్రి॥ 54

సీ॥ గతజన్మకృతకృత్య కర్మభాండంబెల్ల ఆగామియని గనుము రాగమునను ♦ యీజన్మమెత్తినీవిప్పుడు జేసెడికర్మ సంచితముగాన సత్కర్మసలుపు ♦ అరయుంగనీవిప్పు డనుభవించెడిదెల్ల ప్రారబ్ధముగనెంచు ప్రతిదినమును ♦ ఆగామిసంచితము లనుభవజ్ఞానాగ్నిచే దహింపజేయ జన్మలేదు ♦ తొల్లిజేసినఖర్మంబు దీరువరకు మరువకీతత్వబోధ మానసకుమారి ॥ధాత్రి॥ 55

సీ॥ జ్ఞానవంతులమనుచు గొప్పలుచెప్పక యవునుకాదని వాదమాడబోక ♦ మాయకులతో నధికమాటలాడగబోక భీతివచనములకు బెంగపడక ♦ ఆశపాశలనెడి అడవినిబడిపోక మోహసాగరసుడిలోమునగబోక ♦ పాపకృత్యమైన పనులుచేయగబోక ♦ నీచకోరికలు నుదినెన్నబోక ♦ వెనుకజన్మాదులందున్న వెతలుదొలగి మనసునిలుపుము నిర్మలమానమునను ॥ధాత్రి॥ 56

సీ॥ పెద్దపులినిబట్టి బిగియకౌగిటనొక్కి బలిమినిబడద్రోచి నులుమువారు ♦ చెలరేగియుద్ధమున శత్రురాజులనెల్ల బరిమార్చి రాజ్యమును బడయువారు ♦ సర్వదేశ రాజసభాపండితులను గెలిచిబిరుదులు బూనిగులుకువారు ♦ సర్వత్రిమను గెలువజాల రెవ్వరటంచు బాగుగా ప్రజ్ఞలు బలుకువారు ♦ పరమశ్రేష్ఠుల మేమనుచు బరగువారు మనసుగెలిచినవారి సరిసమానులునుగారు ॥ధాత్రి॥ 57

సీ॥ సాధనంబులుమాని సద్గురుసేవించి సంతతంబునమనసు శాంతినొంది ♦ వింతవింతలచింత వంతజేరగనీక అంతరంగమునందు హాయిగాను ♦ భ్రాంతిరహితముజేసి బ్రహ్మమొక్కడెయని చపలంబులన్నియు సమతనిలిపి ♦ సమదృష్టితనలోన సాక్షిగానిలిపియు సర్వకాలంబునొకవరణిగాను ♦ జేసిదేశికస్వామికన్నను దేవుడికను వేరెలేదని దెలియుటే మెక్కువరయ ॥ధాత్రి॥ 58

సీ॥ కొందరు దేశికుని కొనియాడుచుందురు బ్రహ్మంబుగా నెంచి ప్రతిదినమును ♦ కొందరు గురువునే కోరి భజింతురు సర్వేశ్వరుండని సర్వముగను ♦ మరికొంద రాచార్యు మహాదేవునిగ నెంచి స్మరణ జేయుదురు సంశయము లేక ♦ యికనొక కొందరు యిలను సద్గురువునే త్రిమూర్త్యాత్మ గదల [illegible]ముగను ♦ వసుధలో నదుల కెన్ని వంకలు యున్న కడకు వారాసిలో గలయు కరణి సుమ్ము ॥ధాత్రి॥ 59

సీ॥ వ్యక్తి నవలీయు నవ్యక్తులం జెందక వ్యక్తులకును జ్ఞానశక్తి నొసగు ♦ నిర్వాసనా సనగూర్చి దుర్వాసనను బాసి తుర్యాత్మునిగ జేసి దుఃఖమడచు ♦ లోకవాసనకును లోబడినవారెల్ల కల్లనాజూపు చేయు కతమౌని ♦ నిఖిల జగద్భ్రాంతి నిరసన గావించి ఘనమైన బ్రహ్మతత్వమును గాంచి ♦ విశ్వతైజస ప్రాజ్ఞుడగు జీవునకు యీశ్వరునకు భేదమేమియు లేనట్టి బోధ నెరుగు ॥ధాత్రి॥ 60

సీ॥ నేను నేననునదే మేను గాదని యెంచి తెలుసుకొనుటయే యాత్మ తెలివి యనగ ♦ యదినిత్యమనరాదు యానందితము గాని దీనివర్తించెడి తెలివి నరయు ♦ నైమాట లేకను పఠింపరాక కనగనరాక వినరాక గమ్యమగును ♦ శ్రీగురు మాటచే చదరక చిత్తంబు నిలిపిన లక్ష్యము నిజము దొరకు ♦ నను చుబల్కిరి నార్యులిట్లు వసిలోను బాగుగా రాజయోగ సంపన్నులెరుగ ॥ధాత్రి॥ 61

సీ॥ చూపుచే పరిదృశ్య రూపముల్ గనుపించు రూపంబుచే జూపు రూఢి నిలచు ♦ చూపు రూపుల రెంటి ప్రాపుతో జగమయ్యె జగమింద్రజాలంబు జెప్పనేల ♦ నిది భ్రాంతి మూలంబు నిది మహాజాలంబు క్షణభంగురంబు యీ జగతి భ్రమలు ♦ తనకు తానే చూచు తనకు తానే తోచు తనకు తానే జేయు ధాత్రిక్రియలు ♦ గణితమైనట్టి గురుబోధ గలిగినపుడు పుటము బెట్టిన పసిడి వలెను పరిపూర్ణుడౌను ॥ధాత్రి॥ 62

సీ॥ ఆసక్తి లేక నలభ్యముగ ప్రాప్తించు అవని శుభాశుభములను భవించి ♦ ప్రారబ్ధవశత నాపత్సంపదలు గలుగు నుబ్బు స్రుక్కులు లేక నుండవలయు ♦ కర్తవ్యమును లేక వర్తించి లౌకిక శాస్త్రీయమగు కర్మ సలుపవలయు ♦ పుడమి నీయెడ గల్గు పూర్ణజ్ఞానంబుచే నఖిలసంసారమును నరయ మిథ్య ♦ సచ్చిదానందాది యవస్థాత్రయైక సాక్షీవని తెలియు ముమోక్ష మిదియే ॥ధాత్రి॥ 63

సీ॥ సకలదృగాభాస సాకారములకాత్మ సాక్షియైయున్నట్టిజాడ నిజము • నదినిత్యమనరాదు యారోపణముగాని యుండమావుల జలంబుండునట్లు•గాని శ్రీగురుకటాక్షము చేత నరిదీనినిజానిజములు దెలియు నిపుణులెల్ల • భ్రాంతులెల్లవొలగి బ్రహ్మమంద్వైక్యమై స్వప్రకాశులైరి సూక్ష్మముగను • మనసువృత్తులు సర్వమై మేలిమైన పసిడిచందమున నీవును ప్రబలుచుండు ॥ధాత్రి॥ 64

సీ॥ తమతలంపులోన తత్త్వమునుగుర్తెరిగి యేకస్వరూపుడౌ నెట్లనంగ • జలమందుజలమును తైలతైలమునందు పాలయందున పాలు బరగగలసి • యేకత్వమగునట్లు సేర్పున విజ్ఞాని జడమువీడి బ్రహ్మధ్యానమునను • యేకత్వమొంది యీలోకభ్రాంతులువీడి ఘటమఠభిన్న గగనంబురీతి • జక్కగా నైక్యపర్మంబుజాడనెరిగి చిన్మయానంద బ్రహ్మమై జలగుచుండు ॥ధాత్రి॥ 65

సీ॥ రాజయోగధర్మ రహస్యములుగురునిచే దెలియువారికన్ని దేటపడగ • అండపిండాండబ్రహ్మాండములు తెలియును భూతపంచక మెల్లబోల్పనగును • మూర్తిత్రయంబును ముఖ్యశక్తులుమూడు త్రివిధ తనువులుజూడ దెలియుచుండు • సాధనసంపత్తి సచ్చిదానందముల్ తత్త్వంపదాదులు తేటపడగ • నాదముల్ నాడులున్ భువినిబోధపడియు తన్నుదా దెలుసుకొనుటచే తనివినొందు ॥ధాత్రి॥ 66

సీ॥ అజ్ఞానదృష్టిచేఅల్పత్వమొనగూడిజగమునిజమనిదోచి జలగుచుండు సుజ్ఞానదృష్టిచే సూక్ష్మస్వరూపమున సకలదేహములకును సాక్షియగును • విజ్ఞానదృష్టిచే యీశ్వరత్వము గలుగ అణుమాత్రము గదోచు నఖిలజగము • యెన్నిచిత్రములున్న యొక్కరీతిగజూచు మహానియ్యాసకుశూన్యమనగనొప్పు • గురుకృపనుయిట్టి లక్ష్యార్థ గుర్తెరిగి చిత్తశాంతిని అమనస్కసిద్ధులౌను ॥ధాత్రి॥ 67

సీ॥ ధర్మతత్త్వజ్ఞులకుధర్మశాస్త్రముప్రీతి వేదాంతమధ్యాత్మవిధుల ప్రీతి • నీతిమంతులకెల్ల నీతిశాస్త్రముప్రీతి కవిశ్రేష్టులకు మహాకావ్యప్రీతి•లక్షణీయులకులక్షణశాస్త్రమేప్రీతి నైయితిహాసికులకుయితిహాసములుప్రీతి • పౌరాణికులకును బహుపురాణముప్రీతి పరమయోగికిమోక్షపదవిప్రీతి • గురుకటాక్షమున సర్వప్రియములువొలంగి చలనమించుక లేని యచలమున జేరవలయు ॥ ధాత్రి॥ 68

సీ॥ ఆదిశక్తి సృష్టి అఖిలజగంబులు జగమందు దృశ్యముల్ వెలుగుచుండె • దృశ్యమంతయు నొక్క దృక్కుగ దెలుసుకొనుమింగె దృక్కు దృగాత్మలో జిక్కియుండె • నాదృగాత్మను నదే నాత్మన్న యెరుకన్న చైతన్యమును సాక్షి ద్రష్టలనిన • జ్ఞాతజ్ఞానాదులను నీతివాక్యములెల్ల నిరసించవే శాత్మ నిజము దెలిసి • సత్యమాత్మను యచలమందను జేయు నదగిదానిర్వి కల్పసమాధియనగ ॥ధాత్రి॥ 69

సీ॥ సర్వమాత్మగ నెంచగ సామాన్యులకు దరమె దేవతలకును దుస్తరంబనంగ • బ్రహ్మంబుతానన్న నమ్మంగ జాలేక తానుపూర్ణమునొంద తెలియునరమె • బహుజన్మసుకృతి సత్కాలమేమిలేనిదో చిత్తశాంతిని మెలగిసాధ్యపడున • హృదయసదనమునందు చదరనిర్వికమనసు నిలుపువారలె బ్రహ్మనిష్ఠులనగ • దాని దెలియంగనెవ్వారి తరముగాదు • తానుతానైన చోటది తథ్యముగను ॥ధాత్రి॥ 70

సీ॥ యిహపరభోగముల్ యీదేహమును జూచి సర్వమెరిగినటించ సాంఖ్యమునదెను • పనికిరానిగ్రంథములు సర్వమీశ్వరార్పణ జేయ తారకమన నొప్పు తంచిచూడ • సాంఖ్యయోగ్యములనె భ్రాంతియేయిముయులేక అన్నిమరచుటనె అమనస్కమనగ • సర్వయోగాభ్యాస సంగతి నెడబాసి రంజిల్లుటదె రాజయోగమనగ • యిట్టియోగములనాశ్రయించి విసరమెరిగి చిత్తశాంతిని జెందు ప్రియశిష్యులకు ॥ధాత్రి॥ 71

సీ॥ జీవేశ్వరైక్యమును జేయు నేర్పున వాడు సర్వజ్ఞుడై యిలను సంచరించు • ఆనందమొందును అనుభవంబై యుండ నదియిదయని జెప్ప నలవిగాక • కనులు మూసి జూచిన కనులు తెరచి జూచిన తప్పక బ్రహ్మంబు తానెయనుచు • చిత్తశాంతిని యిట్లు చిద్రూపుడై యుండి భావించు జగమెల్ల బ్రహ్మమనుచు • గురుకటాక్షమున బ్రహ్మమై గోప్యముగను యుండు జగమున దేహంబునుండువరకు ॥ధాత్రి॥ 72

సీ॥ సుమము గంధము మిగుల సోద్యమై యున్నట్లు తిలలందు తైలంబు మెలగినట్లు • పండులో బీజంబు ప్రబలుచునున్నట్లు అండమందుండిన పిండమమరినట్లు • కాంతియు దీపంబు కలసి వెలిగినయట్లు జలధిలో జంతువుల్ మెలగినట్లు • క్షీరములు నవనీతము జేరియుండినయట్లు నది సముద్రములోను నమరినట్లు • జీవుడీశ్వరుడైక్యమై చిత్రముగను మెలగుచుండును సాధులమెంచగాను ॥ధాత్రి॥ 73

సీ॥ పూర్వజన్మవిశేష పుణ్యలేశముచేత కారణాచార్యసత్కరు
ణవడసి • వారిచేనుపదేశవర్తియైవిడువక సాధనసంపత్తి సరణిదెలిసి •
సాంఖ్యతారకమనస్క సరసధర్మములెఱిగి పంచముద్రిల ప్రభావమును
గాంచి • అధికారివిషయసంబంధప్రయోజనములను ధర్మములనెల్ల నను
సరించి • సర్వమిట్లునుగు పిదప సంశయమునున్న నదియెమోక్షానుసం
ధాన మద్వయంబు ॥ధాత్రి॥ 74

సీ॥ వర్ణాశ్రమాచార నిర్ణయకులగోత్ర నామరూపములనర్థించు
నొకడు • వేదశాస్త్రాదులువిధితకర్మలుబూని తీర్థయాత్రలు జేయుదరుగు
నొకడు • సాలోక్య సామీప్య సారూప్య సాయుజ్య పదవులు గోరుచు
బరగునొకడు • జ్ఞానభక్తివిరాగమూని భ్రాంతిమధ్యమున పరమాత్మద
ర్శించి ప్రబలునొకడు • సాధనచతుష్టయపరులకీవిశ్రాంతిశాంతిగాని తీవ్ర
మోక్షేచ్ఛపరులకు తృప్తియగునా ॥ధాత్రి॥ 75

సీ॥ సర్వశాస్త్రాదులు చదివిపరమాత్మలో ఐక్యముననెడ బ్రా
హ్మణాధిక్యమేల • పంచభూతవికార ప్రకృతికిపయోంద్రియ చలనముగా
చని క్షత్రియశౌర్యమేల • పంచవింశతితత్వ మందిచెప్పగలేని యో
గినను వైశ్య వ్యవహారమేల • అంతరంగమునందు ఆత్మనెఱుగనియటిల
వనిశూద్రాళి కాయాసమేల • తానుతానైనతత్వంబు బూనలేని మాన
వులకెట్లుగలుగు విజ్ఞానపదవి॥ ధాత్రి॥ 76

సీ॥ యజ్ఞానవృత్తులను యంబుధులింకునే యచలబోధనెడుబడ
బాగ్ని లేక • మఱలస్థమదశైలమేరువ్రల్గాలునే ఆత్మనిశ్చలవజ్రాయు
ధము లేక • ఈషణాత్రయబ్రిను త్రైధంబు లణగునే వైరాగ్యమనువ్యాఘ్రేం
ద్రుండు లేక • మేనునేననుగాఢమేఘుంబుపోలగునే జ్ఞానమనెడుపెద్దగా
లి లేక • పరమపదనిర్గుణానంతప్రాప్యస్థాన మెఱుగనేర్చునె గురుకృపాంజన
ము లేక॥ ధాత్రి॥ 77

సీ॥ రాజసంబనులంక రావణుండణగునే వివరమనుజానకీ విభు
డు లేక • అజ్ఞానగాఢాంధకారంబు పోలుగునే తెలివియనుకమలబాంధ
వుడు లేక • సకల దుర్గుణములను సర్పంబులణగునే స్థిరధర్మమను ఘోర
గరుడి లేక • అభిమానమనెడు దావాగ్ని చల్లారునే జగద్భ్రాంతి రహిత
మను జలము లేక • పరమపదపరిజ్ఞానఘనచిదంబరమునందు గలియుటను
నెవరితరము గురుకరుణ లేక ॥ధాత్రి॥ 78

సీ॥ నేర్పు లేని మొనను నిలుచునా చిత్తంబు కామవికారములగా
లుగాని • మహత్ప్రవృత్తియను మత్త మత్తేభమును జంపి నివృత్తియను సింహ
ముకు విందుగుడిపి • అట్టిసింహము చేత అజ్ఞానవనములో దుష్టగుణమృ
గములను నష్టపరచ • చిత్తశాంతిని బొంది చిద్రూపధ్యానయుగుల తాను
తానైనట్టి తత్వమగును • తత్వముగ మారినట్టి పిదప తానె జగము నంటి
యంటక వెలుగుచుండు నీయమనియమము॥ ధాత్రి॥ 79

సీ॥ తత్వరూపంబెరుక తెగుశాస్త్రములు యెరుక జననమరణ
ములెరుక జాతులెరుక • స్నానసంధ్యానుష్ఠానవ్రతములు యెరుక జ్ఞా
నరూపంబెరుక జ్ఞాతయెరుక • యెరుకయు నాత్మలో నున్న విగ్రహంబులో గు
రిగిన యెరుకయే పరమపదము • అట్టి శైలి నేయట్టి బట్టబైలనియును ఎ
లుగుల నెరుగుపై యెరుకగాన • యెరుక చే సర్వలోకములు నెలగి వెలుగు
చనియెరింగిన యారూపులసనోర్వ॥ ధాత్రి॥ 80

సీ॥ జగములు సృష్టియే. సమయుచుండుటచేత. స్వప్నమని చెలి
యదా జెప్పనేల • జాగ్రత్స్వప్నసుషుప్తి పరిస్థితులు, అనుభవంబేగదా
అందరికిని • అనుభవంబైన నాలదియు నిల్కడలేక. మాయసంసారమును
మతి భ్రమించి • నానాతపములు నాధాన్యభోగ్యములును అనిత్యశుభ
శోభ వైభవముమరిగి • పరోక్షముగ పలుబలుచున్నట్టి పామరులకు సహ
రోక్షధర్మము తెలియుట కొనరాని కోవిదులుగనె॥ ధాత్రి॥ 81

సీ॥ సంసారమిడమడు సన్యాసి యదిగాదు కాషాయవస్త్రముగట్టు ఘ
నుడుగాడు • వేదాంతవాక్యములు యెన్ని యోపలియించి, వాదసంతతడు
పండితుడుగాడు • మరికొమోంకారంబు మధురగానంబట్ల అవివేకజను
లగానంబులట్లు • సత్క్రియల్ పదికోట్లు సల్పనేర్చినగాని తత్వమెరుగక
బ్రహ్మవేత్తగాడు • అల్పసుఖముల కాశపడునట్టి స్వల్పమతులు సరియ
శక్యముగాని బ్రహ్మమందైక్యమగునె॥ ధాత్రి॥ 82

సీ॥ కారణంబున్న నే కార్యంబు తీర్పుదా కార్యంబుతోడ తత్కా
ర్యయుండు • కారణంబుడుగ తత్కార్యంబు నాశమై కార్యంబుతోడ త
త్కార్యబోవు • నటునిలకడ [illegible] త్వలుబోవను పరిజ్ఞానఘనచిదంబర
ము ప్రబలు • విష్ణువు శివ బ్రహ్మ యింద్రాదులైనను యీసూటిగ
సనియుడవిడమవాయ • అసంగతవిగాన సగుణమున నుండునపలసై, నిజ
ము పొడజూపన లెనంటె నిర్గుణంబే॥ ధాత్రి॥ 83

సీ॥ వున్న దెప్పుడు నిండియుండియే యున్నది లేనిదెచ్చటనైన తే
నా లేదు • పలికినబలుకులో, పరికింప లేదది దెలిపిన వెంటనే దెలియబడ
దు • జూచుచూపులచేత జూడగబడదది భక్తియుక్తులకు లోబడక
యుండు • నరయశ్రీగురు సూచనలచేత తనకుదా ప్రథమదరిశనముగా
ప్రతిఫలించు • నబ్ధియందున బుద్బుదం బుద్భవించి నబ్ధిలోగలియుపగిది
యాత్మనుభవంబు ॥ధాత్రి॥ 84

సీ॥ లోచూపుజూడని లోచనంబులునరయ నెమలి పైంట్రికలనే
తత్రములసమము • ఆన్యాలసద్బోధ ఆలించనటువంటి కర్ణములు పుట్టకలు
గుల సమంబె • సజపసంఖ్యనెరుగనటువంటి నాసికము కొలిమితిత్తులసర
ముపలెనుగనుము • సాక్షి నెరుగక యెన్నో చదువులు చదివిన, నోరె ప
నుడమయంచునోగుడప్పు • యింతకును గురునికరుణ యొక్కింత లేక
మరుగుపడ్డమైన ధర్మములు నెరుగవశమే ॥ధాత్రి॥ 85

సీ॥ శబ్దంబు మొదలైన సర్వరూపంబులు శ్రోత్రాదియింద్రియ
జోతకంబు • జ్ఞానేంద్రియములను గనునయంతఃకరణ వాటినిజీవుడా
పతుగనెరుగు • జీవునిగుర్తెరుగ జీవసాక్షికిజెల్లు గానియిన్నిటి లెస్సగాం
చుయెరుక • యెరుకనెరిగేవాటి దేదియులేదింక తనకు మిక్కిలి అన్యత
త్వమేది • యిటుల యెరుకనుజెందును యొకటినొకటి దేహాదులున్న
తత్వముల్ దెలియుకొరకు ॥ధాత్రి॥ 86

సీ॥ ప్రజ్ఞానం బ్రహ్మమనెడు మహావాక్యముల తాత్పర్యమెరి
గింతు దెలియవలెను • ప్రజ్ఞానమనగ సర్వేంద్రియ వ్యవహారములు ఏ
జ్ఞానమున నెరుగునదియె ప్రజ్ఞ • బ్రహ్మమును దెలియుటకు బ్రయత్నించు
దెలివినే ప్రజ్ఞానమని శృతులుబలుకుచుండె • అట్టిప్రజ్ఞానమును ఆచా
ర్యకరుణచే నేనని దెలియుటే నిజపదంబు • గానప్రజ్ఞాన బ్రహ్మగురుధ్యా
నమునను నత్ప్రవర్తనగలిగియుండుటే సార్థకంబు ॥ధాత్రి॥ 87

సీ॥ అహంబ్రహ్మాస్మియనుమహావాక్యములయందు, నహమనుదా
నికన్వయమువినుము• పదునాల్గులోకముల ప్రబలుదేహములలో చైతన్య
మొక్కటే జలగుచుండు • యీ దేహబుద్ధికీ, యిదె సాక్షియైయుండి నేననిస్ఫు
రియించునిదియె అహము • యిదె ద్రష్టయిదె యాత్మ యిదియె చైతన్యం
బు నిదియె లక్ష్యార్థంబు నిదియె బ్రహ్మ • అఖిల దేహంబు లస్థిరములనుచు
విడువ ద్రష్ట బ్రహ్మ వృగాత్మలదలంపెయస్మి ॥ధాత్రి॥ 88

సీ॥ తత్వమసి మహావాక్య తాత్పర్యమెట్లనగ దెలియజెప్పెదవి
నుము దివ్యపదము • యేకస్వరూపమై రాకపోకలులేని పరమాత్మ సు
మ్మి తత్పదముయనగా • సర్వధర్మములు శ్రీ సద్గురునికృపచేత యె
రిగినటువంటి సుస్థిరునియందు • ధీమనోచిత్తాది దేహేంద్రియములకతీత
మై సాక్షియై తేజరిల్లు • నదియె త్వంపదలక్ష్యార్థ మనగజెల్లు ఐక్యమె
నగూర్పునీ రెంటినసిపదంబు॥ ధాత్రి॥ 89

సీ॥ అయమాత్మబ్రహ్మమనెడిమహావాక్యములందుఅయమనునుదా
నికన్వయమువినుము • సత్తుచిత్తానందస్వప్రకాశంబునై అపరోక్షము
గ మహానందమగుచు • దృష్టిగోచరమైన దృశ్యమంతయు గాంచు నా
ప్రత్యగాత్మఅ యమాత్మయనగ • సాక్షి యైనటువంటి సత్వదార్థంబుయై
పరిపూర్ణమైబట్టబయలునగుచు • సర్వలోకములు ప్రకాశించును సమ
యితరిని భయము యేమియులేక నిలచు బ్రహ్మమనగా ॥ధాత్రి॥ 90

సీ॥ మహావాక్యములయందు మర్మమెరిగినపిదప పరిపూర్ణబ్రహ్మ
మై ప్రబలనేర్చి • [illegible] షోడసుల పరిశీలనము జేసి ద్వాదసిమహామం
త్రి భోధనె • అభ్యంతరములేక అచలపరిపూర్ణమగు స్వస్వరూపము
తనకు స్వానుభవమే • యిట్లు తెలియుబ్రహ్మ విద్యోపదేశమంత్ర ధ్యానమే
మనగ యోజాడనీకు • సంశయించకు నాతోడు సర్వమిట్లు దాచకేరి
గింతునీతోడు రహస్యపదమి॥ధాత్రి॥ 91

సీ॥ మంత్రశాస్త్రములెన్ని మదినెంచిచూచినా షోడశాక్షరివం
టి సాటిలేదు • సప్తభూమికలలో నారాంశమరయగా షోడశాక్షరివం
టి సాటిలేదు • నుపని షద్భాష్యంబు లూహించి వెదకినా షోడశాక్షరి
వంటిసాటిలేదు • సర్వసమాధుల నారాంశమరయగా షోడశాక్షరివం
టి సాటిలేదు • పంచదశీతుల్య షోడశీభావ మెరిగి ద్వాదశాక్షరిరూప
మై దేజరిల్లా॥ధాత్రి॥ 92

సీ॥ యీవృత్తిబట్టబయలేమితోచదు నీప్రూహించు మంచు ప్రవృ
త్తమరయ • ఆతెలిపిననుభవంబాత్మలోబరికించి యదిమంత్రమందున
నైక్యపరచి • యదియునుగురువునందైక్యంబుగాజేసి యామైక్యభావ
మే యాత్మనరసి • చూడచూడగరిత్తి సూన్యభావముజెంది బట్టబైలై
నిలుచు భ్రాంతిదొలగి • యిట్టి గుట్టు గురుకృపనాత్మబట్టైనేని బుట్టుట
యు గిట్టుటయు రెండునట్టెనగును॥ ధాత్రి॥ 93

సీ॥ అరయనిరావరణ పరిపూర్ణ పరశివోహంబస్మి యనుచునాగమయోక్తి నతిముదమున • యున్నదిగావున నూహింపపరశివం యావరణరహితమై యలరుచుండు. దానిని శ్రద్ధతో బూనిధ్యానముచేయ జననమరణములను జెందబోవు • జన్మపావనమదే చిన్మయానందంబు ద్వంద్వములులేని అద్వయపదంబు • భానమిట్లురుగ నీజన్మభాగ్యరేఖ నెంచి చెప్పనశక్యంబు నెవరికైనా ॥ధాత్రి॥ 94

సీ॥ ఆకాశమునబయలు అమరినవిధమున వాయువులోధూమమొనరినట్లు • అగ్నిలో కాంతులు అలరుచున్నవిధాన జలమందునవరుచులు జలగినట్లు • భూమిలోరంగులు బొదలుచున్నవిధాన నిశియందుసూన్యంబునిలచినట్లు • చంద్రునిలో హిమము జేరియున్నవిధాన యండలో దీపంబు యుండినట్లు • దిక్కులను నావరింపుచు దివ్యలీల యెరుకయును లేక యేకమై వెలుగుచుండు॥ధాత్రి॥95

సీ॥ చర్మరక్తమాంస చండాలదేహమిది యింతకంటెనీచమెందు లేదు • పలురోగములకులోబడికృళ్లోటయుజూడ ఆత్మపుండీదేహమనగనొప్పు • అమితమగుమాధుర్య అతిరసవర్గమగు ఘనపదార్థములు తాననుభవించ • అట్టిపదార్థములధికదుర్గంధమై మదికింపుగాని మలమూత్రమయ్యె • యేహ్యమగు దేహమేసన్న వెంగళిని గురుడు కీటకముభ్రమరమైనట్లు తేటపరచు॥ధాత్రి॥ 96

సీ॥ పిల్లికూనలుబెట్టి పిల్లలకు పాలెట్టి యిమ్మైనచోటుకు వెతకులాడు • తాపుకుదిరినవెనుక తానోటగరచుకొని పడిళ్లు ద్రిప్పునదేమియనగా • పుట్టినచోటనే పిల్లలున్నట్లైతె పెరుగుటెట్లోయనే ప్రేమచేత • యింటింటికొకపిల్ల యిమిడిబ్రతికేనేర్పు బోధించితనసాటిబోలవిడచు అవ్విధంబున సర్వసాక్షియైనంతవరకు నేర్పు తమశిష్యులకునట్లు నేర్పు గురుడు॥ధాత్రి॥ 97

సీ॥ కోతిపిల్లనుగని కూడదియ్యకకొమ్మలెక్కగోరి కొమ్మకేగుతరిని • తల్లిప్రియత్నంబు పిల్లగ్రహించియు తల్లికడుపునపిల్లదగిలియున్న • ఇచ్ఛామిశాయదు ముచ్చటించదుదాని పిచ్చేమిటోగాని పిలువదెపుడు • పిల్లపట్టేగాని తల్లిపట్టనరాదు పిల్లయున్నదై నపిరికిబడక • తల్లినేర్పెరిగినటువంటపిల్లవలెనే గురునివిడువక స్థిరధర్మమెరుగవలయు॥ధాత్రిగున్నమ సుబ్బారాయుధర్మపత్ని ఆత్మయేయఖిలమనిగనుముఅక్కమాంబ॥98

సీ॥ మేను నేననుకొంచు మీనంబుకేతిగా స్నానమెప్పుడు జేయజ్ఞా
నమగునె ♦ మడినాకుగలదనుచు తడిబట్టలనుపిండి ధరియించనామైల
తొలగిపోనె ♦ ఆచారమధికమై యాకుడాపెదాటెసీపను బదునస్వర్తి నగిరి
పోనె ♦ దేవతార్చన జేసి ధీయుక్తినిలిచిన ఆత్మతోసన కర్మమందబడునె ♦
తనువులోమర్మకర్మములు తెనుసగుస్తు తెలుపుగురుమూర్తియాత్మను
తేటగాను॥ధాత్రి 99

సీ॥ శతావధానులై సభలు మెప్పించిన విద్వాంసుడని యాత్మ
సోద్యపడున ♦ షట్కర్మ చరణ సంగుప్తి యుండిన కర్మఠుడని యా
త్మనెక్కిబడున ♦ మంత్రిముల్ చదివి జపమాలికల దిప్పిన తపసియని
యాత్మమధైర్యపడును అతియింద్రజాలంబు అభ్యసించియుమిగుల భ
యపెట్టినంతాత్మ పట్టుబడున ♦ కాయమందున్న మన్సువాయములను
దొలగద్రోయంగ నాయాత్మయనగ తానె ॥ధాత్రి॥ 100

సీ॥ అన్నమొల్లనటంచు ఆకులుపవలిసి మేకలకంటె తామేలుయా
గున ♦ యడవిలోపల్లిపర్ణాదులు భక్షింప పశువులకంటె తామెచ్చుయా
గున ♦ వాయుభక్షణజేసి పడివాడుచుండిన పాములకంటె బహుప్రాజ్ఞుల
గున ♦ మట్టిడిసిపానములు మరినిలుపబెట్టిన కప్పలకంటె తాఘనులుయా
గున ♦ తప్పగంజాయికల్లులుదాగువారు శ్రేష్ఠులనుచును నేనెందుజెప్ప
జాల ॥ధాత్రి॥ 101

సీ॥ అద్వయమునందు మహదాంకారముదయించి హంకారమం
దుశుద్ధాత్మగలిగె ♦ ఆత్మవల్లాకాశ మాకాశమునవాయు వావాయు
వల్లను అగ్నిబుట్టె ♦ అగ్నిచెజలమును ఆజలము చేపృథివి పృథివివలసిజగ
ము బుట్టుటయ్యె ♦ వకదానివలనొకటి వృద్ధిజెందుట ప్రవృత్తినవియు తిరిగి
లయము జేయునివృత్తి ♦ నివృత్తియోగంబు దెలిసిన నిపుణుడైతె అతనిచే
పంచభూతాగ్నులార్పబడును ధాత్రి 102

సీ॥ పృథివినిజలమందు పొందుగాలయుపరచి నాజలమునగ్నిలోనై
క్యపరచి ♦ వాయువుచేనగ్నిహోత్రునిబోకార్చి నావాయువాకాశమందు
గలిపి ♦ గగనంబుమహదహంకారంబులో కలిపితదహంకృతియుమహాతత్వ
మందు ♦ నైక్యంబుగా జేసి నామహాతత్వంబు సద్వయబ్రహ్మమందైక్యప
రచ ♦ రాకపోకలు రెండును లేకయుండు యట్టిలయయోగమెరిగినయచల
మదియె ॥ధాత్రి॥ 103

సీ॥ వివరమెఱుగక గదా యిలరజ్జువును జూచి పాము యని భయమెంతో పడగవలసె • యుక్తి దెలియక గదా శుక్తి దూరమున గని వెండియనియత్యాసనుండవలసె • నిరుకు దెలియక గదా నిశయందు దుంగ గని దొంగవాడెమొ యని దొలగవలసె • తెలివి లేకను గదా కలలోను గనిన వస్తువులు మెలకువున నవి నెనుకవలసె • నటుల జ్ఞానము లేనిచే జగము నిజమనగవలసె నిజము పరిశీలనము జేయ నచలమయ్యె॥ ధాత్రి॥ 104

సీ॥ నేమి జెప్పెదు నింక నేమియు దోచదు శ్రేష్ఠము కనిష్టమని జెప్పలేను • ప్రళయ కాలాంభుధి భంగిని విశ్వంబు అచల బ్రహ్మంబుగా నావరించె • వెలుపల లోపలా యల్లదిక్కులయందు క్రిందను మీదను సందులందు • నిక్కడ నక్కడ నెల్లదిక్కులనైన అచలాత్మ లేని చోటరయ లేదు • అఖిలజగములు అచలాత్మ యుని మిగింప అదియు సుఖము మనకు మోక్షపదమైన చోటు॥ ధాత్రి॥ 105

సీ॥ పుస్తకంబు కాలిపోయినా దానిలో గ్రంథమేమైనను కాలనట్లు • తనువ్రాలెన్న చనిన తా చావనటువంటి ధర్మమెరుగు వాని తద్విధము నె • కూపవన తటాక గోపురంబులు సహా చెడును గాని బుధులు జెప్పినట్టి • కవిత్వమెన్నడు జడక క్రమమును వృద్ధియై అఖిలజనులకు ప్రియంబై వెలంగు • నని యెఱుంగుము నిందు సంశయము లేక అంతటను పూర్ణమైన దీయచలమేను॥ ధాత్రి 10 6

సీ॥ శ్రీమించు నవఖండ క్షితి వెలయు దివ్యదిశస్థిరమగు మహాసముద్రతీరమునను • సకలసంపదలొసగ సర్వజనులకు కల్పశాఖ నీడన దగిన కాకినాడ • నగరిలో నివశించినందు సజ్జనసాంగత్యమున కొంత శాంతి నొంది • యిందు నేనొకనైదు గ్రంథములు రచియించి ముదముతో మాకిస్తి మోక్షమొంద • చంద్ర తారార్క గగనముల్ క్షితియు నెంతవరకు పరిఢిల్లునంచాక వెలయునట్లు॥ ధాత్రి॥ 107

సీ॥ వసుధలో శ్రీయల్లవంశపావనుడైన పరశురామాఖ్య హరిభక్తుడెలసె • యతనికి కులపత్ని పతిభక్తిగలదియై శీతమ్మ యనుచు ప్రఖ్యాతిజెందె • ధీరాత్ములగువారి ద్వితీయపుత్రుండైన అచ్చియాఖ్యునకు మహాలక్ష్మికును • పుణ్యావశమున వీరిపుత్రుండనగుటచే రామదాసుగ ప్రబలి రహస్యమైన అఖిలరూపాత్మ శతకమను అచలబోధ తేనె జుంటీగవలె మీకు దెచ్చియిస్తి॥ ధాత్రి 108

సీ॥ శ్రీమత్పరమహంస శిష్యపరివ్రాజకుల్ అవనిమోక్షానందు
లవతరించె ♦ వారిక్రుపచేవేదవేదాంత వేద్యులై విశ్వనాథవధూత విను
తికెక్కె ♦ వారిచేనుపదేశవర్తియై మంతిన వేంకటాచార్యులు యశము
నొందె ♦ శ్రీవేంకటాచార్యశిష్యమండలములో యజ్ఞరామాఖ్యునై నెల
శి భువిని ♦ అంతయునుబ్రహ్మమేయటంచాత్మనెరుగ స్వప్రకాశంబెతాన
న్న స్వత్వమమరె ॥ధాత్రి॥ 109

శ్లో॥ అక్రోధవైరాగ్య జితేంద్రియత్వం క్షమాదయా సర్వజనప్రియత్వం,
నిర్లోభ దాతాభయ శోకవర్జితం జ్ఞానస్యచిహ్నం దశలక్షణాని॥ 110

సీ॥ మంగళం పరమాత్మ మంగళం సర్వాత్మమంగళం ప్రజ్ఞాన
బ్రహ్మమునకు ♦ మంగళ మఖండాత్మ మంగళము అధ్యాత్మమంగళంబ
హంబ్రహ్మాస్మినకును ♦ మంగళం శ్రీమూర్త్యాత్మ మంగళంజీవాత్మ
మంగళం తత్వమసియైతునకును ♦ మంగళంశుద్ధాత్మ మంగళంపూర్ణాత్మ
మంగళంఅయమాత్మబ్రహ్మమునకు ♦ మంగళంసర్వసాక్షిక పరోక్షముగను
మంగళం వేంకటాచార్యసద్గురునకు॥ధాత్రి॥ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ. 111

శ్రీ బ్రహ్మశ్రీగన్నవరపు అప్పన్నశాస్త్రి విరచిత పంచరత్నములు.

శ్లో॥ ప్రభాసూర్యం, జ్యోత్స్నా శశిన ముదధిం సర్వసరితో, శ్శిఖాదీపం
స్వాహానల మివమఖాగార లశితం వధూత్వం పుష్యంతీ పతిమనుసరం
త్యంక్కమ వధూశ్చ కాస్తేశ్రీగుణ్నాం కులసరసీ హంసీవసపది ॥ 1

తా॥ సూర్యుణ్ని అనుసరించిన ప్రభవలెనున్నూ చంద్రుణ్ని అనుసరించిన వెన్నెల
వలెనున్నూ దీపము ననుసరించిన కొనవలెనున్నూ యజ్ఞవాటికయందు ప్రకాశించెడి
అగ్నిహోత్రినిను అనుసరించిన స్వాహాదేవివలెను అక్కమ్మయను స్త్రీరత్నము భర్తా
ను అనుసరిస్తున్నదై స్త్రీధర్మమును పరిపాలనచేస్తూ అత్తవారియిల్లయగు గుణ్నంవంశ
మనే కొలనుయందు హంసాంగనవలెను యిప్పుడు ప్రకాశిస్తున్నది.

శ్లో॥ వపుఃప్రాదుర్భావాత్ప్ర భృతి హరిశాసెవామృతరసం పిబన్త్వసంసా
రం విరస మితి మత్వాక్కమ వధూః మనః కృత్వా బ్రహ్మణ్యాయఖిల
జగదుద్వీక్షణవిదా చకాస్తే శ్రీగుణ్నాంకులసరసి హంసీవసపది॥

తా॥ శరీరముయొక్క ఉత్పత్తి మొదలుకొని విష్ణుదేవునియొక్క పాదసేవఅమృ
తమును పానముచేస్తూవున్నదై సంసారమును రసములేనిదిగా తలచి సకలప్రపంచ
మును చూచెడికాలమందున పరబ్రహ్మమందు మనస్సును నిలిపి తన్మయురాలై ప్ర
కాశించెడి అక్కమ్మ అనేస్త్రీరత్నము గుణ్నంవంశమనేకొలనయందు రాజహంసవలె
నె ప్రకాశిస్తున్నది.

శ్లో॥ మహావాక్యరక్షా జగదఖిల మేతత్స భగవానహం బ్రహ్మైత్యేకీకరణపటుభావాప్త విభవా హృషీకేభ్యశ్చేతః పృథగప నయంత్యక్కమవధూశ్చకాస్తే శ్రీగుణ్ణాంకుల సరసిహంసీవసపది॥ 3

తా॥ గురూపదిష్టమైన తత్వమస్యాది మహావాక్యములయొక్క అర్థమును గుర్తెరిగి చరాచరాత్మకమైన యీసకల ప్రపంచకము పరబ్రహ్మమనియును యీజగమందుపుట్టిన నేనున్నూ పరబ్రహ్మమని ఏకీకరణమును చేసి మనస్సును ఇంద్రియములకంటే వేరుగా జేయుచుండెడి. అక్కమ్మ అనేస్త్రీరత్నము గుణ్ణంవంశమనే కొలనుయందు రాజహంసవలెనే ప్రకాశించుచున్నది.

శ్లో॥ ఇయంనారీవారీ భవ గహనకాంతార విహరన్మనో మత్తేభస్యాఖిల దురిత నిర్మూలనకరీ హరిద్యానాసక్తా భవతుత్రుటనరక్తాక్కమవధూశ్చకాస్తే శ్రీగుణ్ణాంకులసరసి హంసీవ సపది॥4

తా॥ ప్రవేశించుటకు శక్యముగాని సంసారమనే అరణ్యమందు సంచరిస్తున్నటువంటి మనస్సనే మదపుటేనుగును బంధించుచున్నటువంటిన్ని సకలపాపములును నశింపజేస్తున్నటువంటిన్ని హరిధ్యానమందాసక్తి గలిగినటువంటిన్ని సంసారమును ఛేదిస్తున్నటువంటి అక్కమ్మ అనే చిన్నది గుణ్ణంవంశమనే సరస్సునందు రాజహంసవలెనే ప్రకాశిస్తున్నది.

శ్లో॥ వధూట్యక్కమాఖ్యా సుగుణమణిపేటీసుచరితా రతా వేదాంతోక్తి శ్రవణ మనన ధ్యానవిధిషుపతిం సుబ్బారాయం గతిమితి విదంతీహ ముదితా చకాస్తే శ్రీగుణ్ణాం కులసరసి హంసీవ సపది॥ 5

తా॥ యోగ్యమైన గుణములనే మణులకు పెట్టెయైనటువంటిన్ని మంచిచరిత్రలు గలిగినటువంటిన్ని తత్వమస్యాది వేదాంతవాక్యములు వినడమందున్నూ మననంచెయ్యడమందున్నూ పరమాత్మను ధ్యానించడమందున్నూ ఆసక్తిగలిగినటువంటి అక్కమ్మ అనేకోమలి తనకు భర్తయైన సుబ్బారాయుని పరమగతిగా తలుచుచూ అఖండానందచిత్తురాలై గుణ్ణంవంశమనే సరస్సునందు రాజహంసవలెనే ప్రకాశిస్తూన్నది.

శ్లో॥ గురుర్యస్యా యజ్ఞాన్వయ తిలకరామోవిజయతే, పతిస్సుబ్బారాయో, మతిరినకులాధీశచరణే ఇమాన్పంచ శ్లోకాంత్సపది రచితాన్ రత్నపదియం గృహీత్వాక్కమాఖ్యా చిరమరమతాం బ్రహ్మణిముదా॥

తా॥ శ్రీయజ్ఞనంశమందు ప్రకాశమానులైనటువంటి రామార్యులు యేవధూటికి గురువై సర్వోత్కృష్టమై వర్తించుచుండెనో యేవధూటియొక్క పెనిమిటి సుబ్బారాయుడనేపేరుచే ప్రసిద్ధినిబొందెనో యేవధూటియొక్క బుద్ధియినకులాధీశ్వరుడైన శ్రీరామునియొక్క పాదములయందు ప్రవర్తించుచున్నదో అట్టి యీఅక్కమ్మ అనే వధూటి నాచేరచించబడిన యీఅయిదుశ్లోకములనూ అయిదురత్నములుగా గ్రహించి చిరకాలము అఖండానందముచే పరబ్రహ్మమందు రమించుగాక.

శ్లో॥ నాగేంద్రహారాయ త్రిలోచనాయ, భస్మాంగరాగాయ మహేశ్వరాయ దివ్యాదిదేహాయ దిగంబరాయతస్మై నకారాయనమశ్శివాయ॥

తా॥ నాగేంద్రుఁడేకంఠహారముగాఁ గలిగినట్టియు మూఁడు నేత్రములు కలిగినట్టియు, భస్మమే మంచిరాగముగాఁ గలిగినట్టియు, జగదీశ్వరుఁడైనట్టియు దివ్యశరీరముకలిగినట్టియు దిగంబరుఁడైనట్టియు నకారస్వరూపుఁడైనట్టియు శివునికొఱకు నమస్కారము.

శ్లో॥మాతంగచర్మాంబరభూషణాయ।సమస్తగీర్వాణగణార్చితాయ త్రైలోక్యనాథాయ పరాంతకాయ।తస్మై మకారాయ నమశ్శివాయ॥

తా॥ గజచర్మమనెడి వస్త్రమేభూషణముగాఁ గలిగినట్టియు సమస్తదేవబృందముచేఁబూజింపబడినట్టియు త్రిలోకములకుఁ బ్రభువైనట్టియు యమునికి శత్రువైనట్టియు మకారస్వరూపుఁడయినట్టియు శివునికొఱకు నమస్కారము.

శ్లో॥ శివాయ గౌరీవదనారవింద వీక్షాయ। దక్షాధ్వరనాశనాయ। చంద్రార్కబింబానలలోచనాయ। తస్మై శికారాయ నమశ్శివాయ॥

తా॥ మంగళకరుఁడైనట్టియు గౌరీదేవియొక్క ముఖకమలమును వీక్షించునట్టియు దక్షబ్రహ్మయాగమును నాశముచేసినట్టియు సూర్యచంద్రాగ్నులే నేత్రములుగాఁ గలిగినట్టియు శికారస్వరూపుఁడయినట్టియు శివునికొఱకు నమస్కారము॥

శ్లో॥ వసిష్ఠకుంభోద్భవగౌతమాది। మునీంద్రవంద్యాయ గిరీశ్వరాయ। శ్రీనీలకంఠాయ వృషధ్వజాయ। తస్మై వకారాయ నమశ్శివాయ॥

తా॥వసిష్ఠాగస్త్య గౌతమ ప్రభృతులగు మునీంద్రులచే వంద్యుఁడయినట్టియు కైలాసమున కీశ్వరుండయినట్టియు నల్లనైన కంఠముకలిగినట్టియు వృషభధ్వజముకలిగినట్టియు వకారస్వరూపుండయినట్టియు శివునికొఱకునమస్కారము.

శ్లో॥ యజ్ఞస్వరూపాయ జటాధరాయ।పినాకహస్తాయ సనాతనాయ జ్ఞానాయ నిత్యాయ శివాయతస్మై।తస్మై యకారాయనమశ్శివాయ॥

తా॥ యజ్ఞస్వరూపుఁడయినట్టియు పినాకమను ధనస్సును హస్తమందు ధరించినట్టియు శాశ్వతుఁడయినట్టియు జ్ఞానస్వరూపుఁడయినట్టియు నిత్యుండయినట్టియు మంగళస్వరూపుఁడయినట్టియు యకారస్వరూపుఁడయినట్టియు శివునికొఱకు నమస్కారము.

బ్రహ్మమురారి సురార్చితలింగం నిర్మలభాసిత శోభితలింగం జన్మజదుఃఖ వినాశకలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥ 1

జనకమహామణిభూషితలింగం దినకరకోటి సమప్రభలింగం సనకసనందన వందితలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥ 2

సిద్ధసురాసురపూజితలింగం బుద్ధివిరాజిత మాహాత్మ్యలింగం సిద్ధపుష్ప సువేష్టితలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥ 3

సురగురుసేవ్య సుపూజితలింగం సురసిజపదయాన సురార్చితలింగము రణవ్యాధి నివారణలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥ 4

యక్షసుకిన్నర పూజితలింగం కుతజగత్రితమ తారణలింగం దక్షసుయజ్ఞవినాశనలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥ 5

కుంకుమచందన లేపితలింగం పంకజపుష్ప సువేష్టితలింగం సంచిత పాపవినాశనలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥ 6

దేవగణార్చిత దివ్యసులింగం భావభక్తిసదార్చితలింగం దారుణదర్ప వినాశనలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥ 7

అష్టతనూపరివేష్టితలింగం సృష్టిస్థితిలయకారణలింగం అష్టదరిద్రవినాశనలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥ 8

— సదాశివాష్టకము —

నమామీశమీశాన నిర్వాణరూపం విభుం వ్యాపకం బ్రహ్మవేదస్వరూపం అజం నిర్గుణం నిర్వికల్పం నిరీహం చిదాకాశ మాకాశ వాసం భజేహం॥ 1

నిరాకారమోంకారమూలం తురీయం గిరాజ్ఞానగోతీతమీశం గిరీశం కరాలం మహాకాలకాలం కృపాలం గుణాగారసంసారపారం నతోహం॥

తుషారాద్రిసంకాశ గౌరం గభీరం మనోభూతకోటిప్రభాశ్రీశరీరం స్ఫురన్మౌళికల్లోలినీ చారుగంగా లసత్ఫాలబాలేందు కంఠే భుజంగా॥ 3

చలత్కుండలం శుభ్రనేత్రం విశాలం ప్రసన్నాననం నీలకంఠం దయాళుం మృగాధీశచర్మాంబరం ముండమాలం ప్రియం శంకరం సర్వనాథం భజామి॥ 4

ప్రచండం ప్రకృష్టం ప్రగల్భం పరేశం అఖండం అజం భానుకోటిప్రకాశం త్రిదాశూలనిర్మూలనం శూలపాణిం భజేహం భవానీపతిం భావగమ్యం॥

కళాతీతకల్యాణకల్పాంతకారీ సదాసజ్జనానంద దాతాపురారీ చిదానందసందోహ మోహాపహారీ ప్రసీద ప్రసీద ప్రభో మన్మథారీ॥ 6

నయావత్ ఉమానాథ పాదారవిందం భజంతే లోకే పరేవానరాణాం నతావత్ సుఖంశాంతిసంతాపనాశం ప్రసీద ప్రభో సర్వభూతాదివాసం॥ 7

నజానామియోగం జపం నైవపూజాం నతోహం సదాసర్వదా శంభు తుభ్యం జరాజన్మదుఃఖౌఘ తాతప్యమానం ప్రభో పాహిఆపన్నమామీశ శంభో॥ 8

రుద్రాష్టక మిదంప్రోక్తం విప్రేణహరతోష్టయే యేపఠంతి నరాభక్త్యా తేశాంశంభూ ప్రసీదతే॥

విష్ణుస్తవము

హేరామా పురుషోత్తమా నరహరే నారాయణా కేశవా గోవిందా గరుడధ్వజా గుణనిధే దామోదరా మాధవా హేకృష్ణా కమలాపతే శీతాపతే శ్రీపతే వైకుంఠాధిపతేచరాచరపతేలక్ష్మీపతేపాహిమాం॥

శ్రీరామప్రార్థన

నమామిభక్తవత్సలం కృపాలశీలకోమలం భజామితే పదాంబుజం అకామినాం స్వధామదంనికామశ్యామసుందరం భవాంబునాథమందిరం ప్రఫుల్లకంజలోచనం మదాదిదోషమోచనం॥ 1

ప్రలంబబాహువిక్రమం ప్రభోప్రమేయవైభవం నిసంగచాపశాయకం ధరంత్రిలోకనాయకం దినేశవంశమండనంమహేశచాపఖండనం మునీంద్రస్వాంతరంజనం సురారిబృందభంజనం॥ 2

మనోజవైరివందితం అజాదిదేవసేవితం విశుద్ధబోధవిగ్రహం సమస్తదుఃఖతాపహం నమామియిందిరాపతీసుఖాకరం సతాంగతి భజేసశక్తిసానుజం శచీపతీప్రియానుజం॥ 3

త్వదంఘ్రిమూలహీనరా భజంతిహీనమత్సరా పతంతి నోభవార్ణవే వితర్కవీచిసంకులే వివిక్తవాసినాసదాభజంతిముక్తయే ముదానిరస్యయిందిరాదికం ప్రయాంతితే గతిస్వరం॥ 4

త్వమేకమద్భుతం ప్రభూనిరీహమీశ్వరం విభూజగద్గురూచ్చశాశ్వతం

తురీయమేకకేవలం భజామిభావవల్లభం కుయోగినం సుదుర్లభం స్వ
భక్తకల్పపాదపం సమస్తసేవ్యమన్వహం॥ 5

అనూపరూపభూపతిం నతోహముర్విజాపతిం ప్రసీదమేనమామితే ప
దాంబుభక్తిదేహమే। పఠంతియేసదష్టకం వరాధరేణతేపదం ప్రజం
తి నాత్రసంశయాం త్వదీయభక్తిసంయుతం॥ 6

శ్రీవేంకటాచార్యాష్టకము

శ్లో॥ లసన్మందహాసం సుధామూర్తిభాసం తమోరూపిపాపప్ర
దాహైకహంసమ్ స్ఫురద్రత్నభూషం సదాభక్తపోషం భజేవేంకటాచా
ర్య పీఠప్రపూజ్యమ్॥ 1

శ్లో॥ తమోత్కృష్టవాసం సదాగ్న్యావిలాసం పరబ్రహ్మ విజ్ఞాన
విద్యావిశేషమ్ సుధాస్వాదుభాషం సురేంద్రప్రవేషం భజేవేంకటా
చార్య పీఠప్రపూజ్యమ్॥ 2

శ్లో॥ సుశాంత్యాతితోషం వినష్టప్రదోషం సువేదాంతసూత్రప్రబో
ధాతిశేషమ్ సదాతీర్థవాసం సురర్షిత్రిభాసం భజేవేంకటాచార్యపీఠ
ప్రపూజ్యమ్॥ 3

శ్లో॥ సదాధ్యానలోలం నరాచింత్యలీలం విరాజత్కిరీట ప్రభారత్న
జాలమ్ దురాత్మాంతకాలం కరాధ్యక్షమాలం భజేవేంకటాచార్యపీఠ
ప్రపూజ్యమ్॥ 4

శ్లో॥ లసద్భూతిఫాలం మనోహారిశీలం కవాటాతికాంతప్రవక్షోవిశా
లమ్ స్ఫురద్రత్నచేలం వరజ్ఞానలీలంభజేవేంకటాచార్యపీఠప్రపూజ్యమ్॥

శ్లో॥ విశుద్ధాంతరంగం మహాయోగిసంగం నిజానందసింధు ప్రమ
గ్నస్వచిత్తమ్। సదాధ్యానపూతం ధరావ్యాప్తకీర్తిం భజేవేంకటా
చార్య పీఠప్రపూజ్యమ్ 6

శ్లో॥ నతాభీష్టపూరం స్తుతోరిష్టహారం జనాలోకనేచ్ఛావివృద్ధప్రకా
రమ్। భజేచంద్రమౌళీశ పూజాపరంతం భజేవేంకటాచార్య పీఠప్ర
పూజ్యమ్ 7

శ్లో॥ శ్రీవేంకటార్య వరపాదసరోరుహైకసేవాపరోభవతు సచ్ఛి
వదః ప్రజానమ్ మిథ్యాప్రపంచ బృహదర్ణవమగ్నచిత్త సంతారణైకప
రతత్త్వ విచారపోతః. 8

శ్లో॥ అకారం ఉకారం మకారం తృతీయం ఓంకారబ్రహ్మకం ప
రంజ్యోతిరూపం అనాధనబిందు కళాతీతమంత్రం చిదానందరూపం
హరూపం హరూపం॥ 1

శ్లో॥ ఓంకారపీఠం జగత్సద్మరూపం సుచైతన్యజ్యోతి రత్నయాదివ్య
తేజం కళాతీతగురుమండలా కారకాయం చిదానందరూపం హరూపం
హరూపం. 2

శ్లో॥ నిరాకాశమాకాశమాకాశరూపంనిరాకారసాకారమోంకార
గుహ్యం సహస్రార మధ్యస్థ బిందుస్వరూపం చిదానందరూపం హరూ
పంహరూపం. 3

శ్లో॥ మనోబుద్ధిచిత్తంచ హాంకారనాహం నశ్రోత్రనా జిహ్వాన తో
ఘ్రాణనేత్రంన భోభూమి తేజోన వాయోనతోయం చిదానందరూ
పం హరూపం హరూపం. 4

శ్లో॥ నజాగ్రన్న మేస్వప్న భావన్నషుప్తిన సాకేనజీవాత్మరూ అంత
రాత్మ పరమాత్మ పరబ్రహ్మ రూపప్రకాయం చిదానందరూపంహరూ
పం హరూపం. 5

శ్లో॥ ఓంకారమధ్యస్థ విశ్వేశనాధం నాధానుమధ్యస్థ విశ్వేశ తేజం
తేజానుమధ్యస్థ విశ్వేశమానం చిదానందరూపం హరూపం హరూపం

శ్లో॥ సదాకారమధ్యస్థ పంచాంచవర్ణం ప్రపంచాత్మకం పంచసోపా
నసౌఖ్యం తెనత్తారకాబ్రహ్మ రామాయస్తోత్రంచిదానందరూపం హరూ
పం హరూపం. 7

శ్లో॥ అహంనిర్వికల్పో నిరాకారకాయం షడాధారభిన్నశ్చ రామా
యయోగం ధరారాజ యోగప్రకాశం చిదానందరూపం హరూపం
హరూపం, 8

శ్లో॥ యతీరాజనీడా స్వయంబోధిచంద్రం వెంకటాచార్యసత్పుత్ర
రామాఖ్యనామం గురూరామచంద్రష్టకస్తోత్రగీతం చిదానందరూపం
హరూపం హరూపం॥9

ఉ॥ శ్రీరమణీశుడెల్లపుడు శిష్యుల బ్రోచుచు తత్త్వశాస్త్రస
త్సారమెరింగి శిష్యజనసంగమునెల్ల తరింపఁజేసి సం
చారమొనర్చునట్టి భవసాగరభంజను నెల్లవంశజున్
సారదయాసముద్రుని విశాలసుధీంద్రు రామదాసునిన్. 1

ఉ॥ సీతదురంధరుండు తులసీగ్రగుణ తత్త్వవిశారదాంబుస
ద్భూతదయాపరుండు కలిదోషవిదూరుఁడు సత్త్వమూర్తి ల
క్ష్మీతరుణీశు పాదసరసీరుహభక్తుఁడు యల్లవంశసంభూతుఁడు
రామదాసునకిబోలుదురే యిలనెల్లమానవుల్.

మ॥ అరిషడ్వర్గమునందు జిక్కి విషయవ్యాపారవశ్యంబునన్
శిరులే శాశ్వతమంచు నమ్మి భువిలో క్షీణించు మూఢాత్ములన్
దరియింపన్ బ్రభవించి శిష్యగణమున్ దాసూర్చిత శాస్త్రార్థముల్
మరుగుల్ జెప్పను యల్లవంశజులలోన్ రామదాసుండిలన్.

పంచచామరము॥ రమాదినాదు నాత్మనిల్పి నమ్మటంచు శిష్యులన్
యమాదియష్టయోగ సన్నియామకంబులన్ సదా
తమంబుబాసి తెల్వినొంద తత్త్వశాస్త్రబోధనక్రమంబుగాను
దెల్పునెల్ల రామదాసుఁ డెప్పుడున్.

మత్తకోకిల॥ సత్తుచిత్తు నెఱింగి ప్రకృతిసంశయంబులుబాసి సం
పత్తులెల్లరోసి శిష్యులబాములన్ విదళింపుచున్
మత్తులై చెడునట్టి మూఢులమాంద్యమెల్లను వేగనిర్వర్తి చేయును
యల్లవంశ్యుఁడు రామదాసిలవింతగన్.

గద్య। ఇత్యాది శ్రీపరమహంస స్వరూపులగు ముముక్షుజనులచే నుతింపఁదగునట్టుల
సకలవేద శాస్త్రపురాణాది వుపనిషత్తులలో జెప్పబడిన ఆత్మతత్త్వరహస్యార్థ
ములంగూర్చి శ్రీగురుకటాక్షంబున నాకనుభవమైనంతవరకు స్పష్టముగా
సులభశయిలిని సర్వజనోపయుక్తంబగునట్టుల శ్రీసచ్చిదానంద
పరబ్రహ్మ స్వరూపులగు మంతెన వేంకటాచార్య గురుచరణా
రవింద మరంద బిందుసందోహపానపరవశ భృంగ శ్రీ
నాగులగోత్రవంశ పయఃపారావార సంజనిత రాకా
సుధాకర అచ్చయార్యాన్వయ మహాలక్ష్మాంబ గర్భ
జనిత సకలసజ్జనవిధేయ యల్లరాము దాసా
న్వయ ప్రణీతంబగు అఖిలరూపాత్మ శత
కమను అచలపరిపూర్ణ సుబోధము.

సంపూర్ణము.



శ్రీయుక్త రామదాసు కాకినాడ, గోదావరిజిల్లా.


శ్రీ గురువర్యులు మంచిన వేంకటాచార్యులు శిష్యవర్యుడు శ్రీ యడ్ల రామదాసు

ప్రకటన

ఈక్రింద వివరించియుండు గ్రంథములు వలయువారు గోదావరిజిల్లా కాకినాడ రామకృష్ణారావుపేట పరమానంద మందిరములోనుండు యడ్ల రామదాసుగారికి వ్రాసిన పంపబడును.

యడ్ల రామదాసుగారిచే రచియింపబడిన గ్రంథములు.

అఖిలరూపాత్మశతకము. 0-3.0

స్వస్వరూపజ్ఞాన సూర్యోదయమను తత్త్వకీర్తన వచనకావ్య సూక్తిగ్రంథము. 0-12-0

సుజ్ఞానచంద్రికయను యడ్ల రామదాసు చరిత్రము. ... 0-5-0

సుబోధామృతమను యడ్ల రామదాసు హరికథ. ... 0-[illegible]-0

మానసబోధ శతకము. 0-1-0

చిత్తనాల కొండయ్యదాసుచే రచియింపబడిన గ్రంథములు.

నానార్థతత్త్వసుజ్ఞాన సుదర్శనం. ... 0-6-0

హేమగిరి శ్రీరామశతకము. ... 0-2-0

కంటా అప్పలదాసుచే రచియింపబడిన గ్రంథములు

సుజ్ఞానబోధిని 0-5-0

కేచన్లపుర శ్రీరామశతకము. 0-2-0

12 ప్రతులు ఒక్కసారి కొనువారికొక ప్రతి యుచితముగా నియ్యబడును. పోస్టేజి కొనువారే వహింపవలెను.

యడ్ల రామదాసు
కాకినాడ.